## పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణకు చర్యలు: కొప్పుల



కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మన్సూరాబాద్, ఏప్రిల్ 11: మన్సూరాబాద్ నుంచి ఆటో నగర్ మీదుగా పోచంపల్లికి వెళ్లే పాత రోడ్డును పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీలోని కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ కోసం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ కు సమర్పించిన వినతి పత్రం వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించేందుకు డీపీఆర్ నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రమంత్రి లేఖ రాసినట్లు తెలిపారు. పాత పోచంపల్లి పునరుద్ధరణ వలన విజయవాడ జాతీయ రహదారి పై ప్రతినిత్యం నెలకొంటున్న ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా రోడ్డు పునరుద్ధరణకు కృషి చేస్తున్న ఎంపీ రాజేందర్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆయుష్‌లో ముగిసిన సదస్సు



సదస్సుకు హాజరైన వారితో డైరెక్టర్ జీపీ ప్రసాద్, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 11: సైదాబాద్ లోని జాతీయ భారతీయ వైద్య విజ్ఞాన వారసత్వ సంస్థ (ఆయుష్) లో ఐదు రోజులపాటు జరిగిన ఆయుర్వేద చారిత్రక వస్తువుల, టాంజాబుల్, ఇం టాంజాబుల్ ప్రదర్శన సదస్సు శుక్రవారం ముగిసింది. 'స్పర్శ , అస్పర్శ సాక్ష్యాల ద్వారా ఆయుర్వేద చారిత్రక వస్తువుల ప్రదర్శన" అనే అంశంపై ఐదు రోజుల పాటు జరిగిన సదస్సు విజయవంతంగా ముగిసిందని ఆ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ జీపీ ప్రసాద్ తెలిపారు. ఈ సదస్సులో తిరుమల –తిరుపతి దేవస్థానం మాజీ డైరెక్టర్, చరిత్రకారుడు ప్రొఫెసర్ పి. రంగనాయకులు, జల్గావ్‌లోని హెరిటేజ్ ఫౌండేషన్ డైరెక్టర్ భుజంగ్ రామారావు బోబ్డే, ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ, మ్యూజియం రిటైర్డ్ ఉప డైరెక్టర్ జి. వెంకట రత్నం, తదితరులు హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.

## జ్యోతిబా పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, ఏప్రిల్ 11: జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. మీర్ పేట్ చౌరస్తాలో దళిత, బహుజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్, తుక్కుగూడ, మహేశ్వర మండలంలోని వివిధ గ్రామాలలో, బడంగ్‌పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. విద్యకు పెద్దపీట వేసి నూతన మార్గాలను చూపించారని కొనియాడారు. వారి ఆలోచనలకే కొనసాగింపుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో 1,000 గురుకులాల్ని ప్రారంభించారన్నారు. అందులో 600 గురుకులాలు ప్రత్యేకంగా బాలికల కోసం ఏర్పాటు చేశారని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడుఅర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, సిద్దాల బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రమేష్, విజయ్, దయానంద్, మహిళా అధ్యక్షురాలు సునీత, సుర్వీలత పాల్గొన్నారు.



మీర్ పేట్ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న దళిత బహుజన సంఘాల నాయకులు

## చిరస్మరణీయుడు సామ బాల్‌రెడ్డి



సామ బాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న సామ రమణారెడ్డి

చంపాపేట, ఏప్రిల్ 11: రాజకీయాలకు అతీతంగా చంపాపేటలోని బలహీన వర్గాల ప్రజలకు తన స్వంత భూమిని పంచిపెట్టి, గూడు కల్పించి వారి గుండెల్లో చెరగని దీపంగా మిగిలారు చంపాపేట మాజీ సర్పంచ్ స్వర్గీయ సామ బాల్‌రెడ్డి అని టీడీపీ చంపాపేట మాజీ అధ్యక్షుడు మెట్టు సంజీవరెడ్డి అన్నారు. ఆయన 24వ వర్ధంతి సందర్భంగా చంపాపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట ఆయన విగ్రహం వద్ద ఆయన కుమారుడు మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, మనవళ్లు సామ గౌతంరెడ్డి, సామ వంశీధర్‌రెడ్డి ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చంపాపేట డివిజన్‌కు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరందరి సంయుక్త ఆధ్వర్యంలో వారు బాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు నాయకులు మెట్టు వెంకట్‌రెడ్డి, కట్ట వెంకటేశ్, ముత్యాల సత్యనారాయణ, ఏడ శంకర్ మాట్లాడుతూ, చంపాపేట అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి స్వర్గీయ బాల్‌రెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. స్వర్గీయ సామ బాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి మనువళ్లు సామ గౌతంరెడ్డి, వంశీధర్‌రెడ్డిలు చంపాపేటలోని విద్యాబోదిని స్కూల్ ఆవరణలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు సామ సురేందర్‌రెడ్డి, కట్ట వెంకటేశ్, భాను ప్రకాశ్‌రెడ్డి, అబ్దుల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## దర్పల్లి నోరు అదుపులో పెట్టుకో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ్మారావు తదితరులు

### బీఆర్ఎస్ యూత్ జిల్లా ఇన్‌చార్జి నర్సింహ్మారావు

వనస్థలిపురం, ఏప్రిల్ 11 : లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని బీఆర్ఎస్ యూత్ జిల్లా ఇన్‌చార్జి మాధవరం నర్సింహ్మారావు అన్నారు. శుక్రవారం బీఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్డదారిలో మోసం చేసి కార్పొరేటర్ అయిన దర్పల్లికి హరీష్‌రావును విమర్శించే స్థాయి లేదన్నారు. లింగోజిగూడ దివంగత కార్పొరేటర్ ఆకుల రమేష్ గౌడ్ మరణిస్తే తాము పోటీ చేయకుండా ఉన్నామన్నారు. ఏకగ్రీవం చేసేందుకు తానే ముందుంటానని చెప్పిన దర్పల్లి మోసం చేసి పోటీలో ఉన్నాడన్నారు. అటు ఆకుల రమేష్ కుటుంబాన్ని, ప్రజలను మోసం చేశాడన్నారు. మూడు పర్యాయాలు మంత్రిగా పని చేసి, నిరంతరం ప్రజల్లో ఉండే హరీష్ రావుపై అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల శ్రీనివాస్‌రెడ్డి, మేకల శ్రీకాంత్, చేగోరి భాస్కర్, సాయి, రవి, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

నాటి ఉద్యమ స్ఫూర్తితో..

## గులాబీ దండు కదం తొక్కాలి

### మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి

హయత్ నగర్, ఏప్రిల్ 11 : బీఆర్ఎస్ వరంగల్ లో తలపెట్టిన రజతోత్సవ సభకు నాటి ఉద్యమస్ఫూర్తితో గులాబీ దండులా తరలిరావాలని హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హయత్ నగర్ లోని తిరుమలరెడ్డి నివాసంలో బీఆర్ఎస్ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణను సస్యశ్యామలంగా మార్చారని, సాగు, తాగునీరు, ఉచిత కరెంటు, రైతు బీమా, రైతుబంధు వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ మాయమాటలను నమ్మి ప్రజలు పట్టం కడితే, హైడ్రా పేరుతో ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ భూములు అమ్మడం తప్ప.. ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం మరోసారి అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరం ఉందన్నారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోసం ఆరాటపడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ జనరల్ సెక్రెటరీ యానాల కృష్ణారెడ్డి, మాజీ ప్రెసిడెంట్ గుడాల మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, నక్క రవీందర్ గౌడ్, సత్తిరెడ్డి గంగని నాగేష్, రమేష్, గుజ్జ జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శుక్రవారం కంచన్‌బాగ్‌లో ఊరేగింపు నిర్వహించిన కాంచన్‌బాగ్‌లోని బీడీఎల్ సంస్థకు చెందిన బీసీ వెల్ఫేర్ అసోసియేషన్

## నల్లజెండాలతో ముస్లింలు నిరసన





సైదాబాద్‌లో మసీదుల వద్ద నిరసన తెలుపుతున్న ముస్లింలు

సైదాబాద్, ఏప్రిల్ 11: కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం మైనార్టీ ప్రజల హక్కులను హరించే విధంగా ఉందంటూ శుక్రవారం ముస్లింలు ఈద్గాలు, మసీదుల వద్ద తమ నిరసన తెలియజేశారు. శుక్రవారం ఖాద్రీయ మసీద్, బిలాల్ మసీదు, కుబ్బా మసీద్, ఉజాల షా ఈద్గాలలో ప్రార్థనలు చేసిన అనంతరం శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలను ధరించి, నల్లజెండాలను, ప్లే కార్డులను ప్రదర్శిస్తూ తమ నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించడం ద్వారా సవరణ బిల్లు చట్టంగా మారడం ద్వారా ముస్లింలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఈద్గా, మసీదు, సైదాబాద్ చౌరస్తాలో యువకులు, చిన్నారులు ప్లే కారులను చేతబట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అదేవిధంగా ఉజాలా షా ఈద్గా మైదానంలో బహిరంగ సభను నిర్వహించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ద్వారా కలిగే అంశాలను వక్తలు వివరించారు. న్యాయస్థానంలో చట్ట సవరణకు వ్యతిరేకంగా పోరాడుదాం పిలుపునిచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సైదాబాద్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రేపు మూడు ఆదర్శ వివాహాలు

సైదాబాద్, ఏప్రిల్ 11: రూపాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ, దివ్యాంగుల మూడు జంటల ఆదర్శ వివాహాన్ని ఆదివారం సైదాబాద్ ఎస్బీహెచ్ గడ్డి అన్నారం కాలనీ శ్రీనివాస కమిటీ హాల్లో నిర్వహిస్తున్నట్లు రూపాయి ఫౌండేషన్ చైర్మన్ నాగమల్ల అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటలకు లక్ష్మితో సంజయ్ కుమార్ స్వామికి, సంతోషతో జంగయ్యకు, వైశాలి తో రాహుల్ కుమార్ కు హిందూ సంప్రదాయ పద్ధతిలో ఆదర్శ వివాహాలు జరిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ మూడు వివాహాలు దాతల సహాయ సహకారాలతో జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ విస్తృత స్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు చింతల రవికుమార్

వనస్థలిపురం, ఏప్రిల్ 11: బీఆర్ఎస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ విస్తృత స్థాయి సమావేశం పార్టీ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పార్టీ రజతోత్సవ సభన విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ క్యాడర్‌కు సూచనలు చేశారు. పార్టీ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వరంగల్‌కు తరలివెళ్లాలన్నారు. ఈ సమావేశంలో చాపల శ్రీనివాస్ యాదవ్, లగ్గోని శ్రీధర్‌గౌడ్, మధుగౌడ్, ఆనంద్ రాజ్, అజయ్ యాదవ్, మల్లేష్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, కిషోర్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలే



పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అరవింద్ శర్మ



గడ్డి అన్నారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో...



కందుకూరు నేదునూరులో ..

ఆర్కే పురం, ఏప్రిల్ 11 : స్త్రీ అభ్యున్నతికి, బాలిక విద్య, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి అరవింద్ శర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక అసమాన తలపై అలుపెరుగని పోరాట పటిమతో అణగారిన వర్గాల ప్రజల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, ఏప్రిల్ 11: సంఘ సంస్కర్తగా, సామాజిక తత్వవేత్తగా, సమసమాజ స్థాపనకై కృషి చేసి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి, రచయిత మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని గడ్డిఅన్నారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సరస్వతీ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, రవీందర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, కృష్ణ, యదా శంకర్, విక్కి గౌడ్, నర్సింహా, శైలజ, మల్లిక, విజయలక్ష్మి, అరుణ,పరమేశ్వరి, వాని, లక్ష్మి,హసీనా, ఉమ,నాగమణి, వరలక్ష్మి, ఉష, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు , ఏప్రిల్ 11. పూలే ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ నాయకులు జయంతిని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన దేశానికి సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కందుకూరు మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుయ్యని సామయ్య, దాసర్లపల్లి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ తాండ్ర దేవేందర్ , బాచుపల్లి మాజీ ఎంపీటీసీ సురేష్ , బీఆర్ఎస్ నాయకులు గుల్వీ జైపాల్ , శ్రీనివాస్ , నర్సింహ, ఉదయ్, మస్కు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు .ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బుట్టి బాలరాజ్, సీనియర్ నాయకులు అంజయ్య, సత్యం, భరత్ ,పాల్గొన్నారు.

### నేదునూరులో పూలే విగ్రహం ఏర్పాటు చేస్తాం

మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా గ్రామంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రూప్ చందర్, వెంకటేష్, కుమార్, శ్రీరాములు ,సాయిలు , యాదయ్య, నరసింహ, ఆంజనేయులు, రాములు , యాదయ్య , భాస్కర్, పాల్గొన్నారు.

సైదాబాద్, ఏప్రిల్ 11: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని బీజేపీ రాష్ట్ర యువమోర్చా నాయకులు లింగాల హరి గౌడ్ అన్నారు. శుక్రవారం సైదాబాద్ లో పూలే జయంతిలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి.. పూలమాల వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ, పూలే అణగారిన వర్గాల ఉద్ధరణ, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారత ఆధునిక భారతదేశంలో అనేక ప్రభుత్వ విధానాలకు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్, ఏప్రిల్ 11: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ సలీం నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు, 11కేవీ ఫరాత్ హాస్పిటల్, 11కేవీ వాహెద్ నగర్, 11కేవీ ఆస్మాన్ ఘడ్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11గంటల నుంచి 11:30 వరకు, 11కేవీ ఎంఎంహెచ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుంచి 1:00 వరకు, 11కేవీ కాలడేరా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల వరకు, 11కేవీ బ్యాంకు కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఒకటిన్నర వరకు, 11కేవీ వెంకటేశ్వర ఆలయం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి 5 గంటల వరకు, 11కేవీ ఆనంద నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు, 11కేవీ అక్బర్‌బాగ్ ఫీడర్ పరిధిలో 2.30 నుంచి ఐదు గంటల వరకు, 11కేవీ శ్రీపురం కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి రెండు గంటల వరకు, 11కేవీ అబ్బాస్ వాటర్ ట్యాంక్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 2.30 వరకు, 11కేవీ పల్టన్ ఫీడర్ పరిధిలో మూడు గంటల నుంచి మూడున్నర వరకు, ఆయా ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలతోపాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జ్యోతిబాపూలే సేవలు ఎప్పటికీ మరువలేనివి..



హయత్ నగర్ లో జ్యోతిబా పూలే జయంతిలో కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, నరసింహారెడ్డి

హయత్ నగర్, ఏప్రిల్ 11 : సమాజానికి మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం హయత్‌నగర్ మండల కార్యాలయం ఎదుట జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు స్వామి, ఎర్ర రవీందర్, హయత్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకిటి బాలరాజు ముదిరాజ్, యువజన సంఘం అధ్యక్షుడు లింగం సందీప్, ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వేరువేరుగా మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, ముద్దగోని లక్ష్మీ ప్రసన్న, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రుద్ర యాదగిరి, టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీష్ యాదవ్, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఉద్రిక్తం

■ బాల్‌పూర్ తహసీల్దార్‌తో కాలనీ ఫెడరేషన్ సభ్యులు వాగ్వాదం



తహసీల్దార్ ఇందిరా దేవితో వాగ్వాదం చేస్తున్న ఫెడరేషన్ సభ్యులు

బడంగ్‌పేట్, ఏప్రిల్ 11: బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీ పెడరేషన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, నర్సిరెడ్డి లు తహసీల్దార్‌తో బాహబాహీకి దిగారు. మాటా మాట పెరిగి గందరగోళానికి దారితీసింది. జిల్లెలగూడలో అక్రమ నీటి ట్యాంకర్ల వ్యాపారం జోరుగా సాగుతుందని ఫెడరేషన్ నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తాము ఇచ్చిన ఫిర్యాదు బయటకు ఎలా ఇస్తారని తహసీల్దార్‌తో వాగ్వివాదానికి దిగారు. ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని తహసీల్దార్‌పై ఫైర్ అయ్యారు. వాటర్ మాఫియా చెలరేగిపోతున్నా అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. కాలనీ పెడరేషన్ నాయకులు ఇచ్చిన దరఖాస్తును తాను ఎక్కడ బయటకు ఇవ్వలేదని ఎంత చెప్పినా వినకుండా నోటికి వచ్చినట్లు మాట్లాతున్నారని తహసీల్దార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే సంబంధిత వాటర్ వర్కర్స్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటర్ ట్యాంకర్లపై చర్యలు తీసుకోవాలని మీర్‌పేట సీఐ నాగరాజుతో ఫెడరేషన్ సభ్యులతో మాట్లాడించిన తర్వాత కూడ వారు ఇష్టాను సారంగా మాట్లాడిన్నట్లు ఆమె అవేదన చెందారు. నీ సంగతి చూస్తామని తహసీల్దార్‌కు బెదిరించడం జరిగిందని సిబ్బంది వాపోయారు. మహిళా తహసీల్దార్ పై దురుసుగా మాట్లాడటం పై డిప్యూటీ తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చి రావాడంతోనే పెడరేషన్ సభ్యులు గొడవకు దిగడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సిబ్బందికి రక్షణ లేకుండా పోయిందన్నారు. తహసీల్దార్‌పై దాడికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

### కాలనీ ఫెడరేషన్ నాయకుల పై మీర్‌పేట పీఎస్‌లో ఫిర్యాదు

ఆల్ కాలనీ ఫెడరేషన్ నాయకులు తనపై దాడిచేయడానికి వచ్చారని తహసీలాల్దర్ ఇందిరా దేవి మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఫెడరేషన సభ్యులు రచ్చ రచ్చ చేశారని ఆమె అన్నారు. తమ సిబ్బంది ఎంత నివారించే ప్రయత్నం చేసినా ఫెడరేషన్ సభ్యులు వినడం లేదన్నారు. మీ సంగతి చూస్తామని బెదిరించడం జరిగిందన్నారు. తాసీల్ధార్ ఎలా పనిచేస్తారో చూస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇలా చేస్తే ఉద్యోగులకు రక్షణ ఎక్కడ ఉంటుందన్నారు. కార్యాలయంలో గొడవ జరుగుతున్నట్లు తహసీల్దార్ ఫోన్ చేసిన్నట్లు సీఐ నాగరాజు తెలిపారు. వాటర్ ట్యాంకర్లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే మేము ఇచ్చిన లేటర్ లీక్ చేస్తున్నారని కాలనీ ఫెడరేషన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహరెడ్డి, మల్లారెడ్డి అన్నారు. ఎన్ని సార్లు చెప్పినా చర్యలు తీసుకోవడం లేదన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that under the instructions of my client Theratipally Pavan Kumar, S/o. Theratipally Venkataiah, Occ: Business, R/o. Flat No. 301, Aditya Summit, Road No. 82, Veterinary Colony, Film Nagar, Shaikpet, Hyderabad, Telangana-500 096, Cell No. 7893084848 and he purchased the Plot No. 29/A, admeasuring 250 Sq.yards or 209 Sq.mtrs. in Sy.Nos. 93 and 94, situated at Ward No. 4, Block No. 9, Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded by North: Plot No. 30, South: 30 wide Road, East: Plot No. 29, West: Plot No. 28 through a Regd. Sale Deed Doc.No. 131/2001 of SRO Hayathnagar from T.Bharathamma. That on 27-03-2025, he noticed that the original link document i.e., Sale Deed Doc.No. 2018/1982, Book-I, Dt. 18-03-1982, Registered at SRO Hayathnagar pertaining to the above said property was lost from his custody at Uppal Bhagayath Xerox Centre, as such my client hereby request the public that if anyone found kindly return the same to me or to my client. If any person having any objections may notify the same to me or to my above said client within (7) days of publication of this notice. If anyone misuses the said document my client will not be responsible.

**Sd/- V.LINGASWAMY,**
M.B.A., LL.B., Advocate
Plot No. 37, Maitripuram Colony,
Karmanghat, Saroornagar,
R.R. District-500 079,
**Cell No. 9848389497.**